## ఎస్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం, విజయవాడ.

పత్రికా ప్రకటన దీ.02.08.2024.

## మరణించిన హోంగార్డుల కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందించిన పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించిన లేక పదవీ విరమణ చేసిన వారు ఆర్ధికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి సదరు చనిపోయిన హోంగార్డు కుటుంబాలకు లేదా పదవీ విరమణ చేసిన హోంగార్డులకు ఆర్ధిక ఆసరా కల్పిస్తున్న విషయం విదితమే.

ఈ సందర్భంగా హోంగార్డ్ (హెచ్.జి. నెం 1128) యాగంటి కోటేశ్వరరావు మరియు (హెచ్.జి. నెం 641) మోహనరావు లు విజయవాడ నగర హోంగార్డు యూనిట్ నందు విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణాలతో మరణించినారు. మరణించిన హోంగార్డులు కోటేశ్వర రావు మరియు మోహనరావుల కుటుంబాలకి ఆర్ధిక సహాయంగా ఒకొక్కరికి రూ. 5 లకల నగదు చెక్కులను ఈ రోజు దీ.02.08.2024వ తేదీన పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్ గారి చేతులమీదుగా కోటేశ్వరరావు భార్య నాగలక్ష్మి గారికి మరియు మోహనరావు భార్య ప్రమీలా గారికి అందజేయటమైనది.

ఈ కార్యక్రమంలో డి.సి.పి. అడ్మిన్ కృష్ణమూర్తి నాయుడు, హోంగార్డు ఆర్.ఐ. శ్రీ కె.సుధాకర రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.